క్లుప్తంగా

ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నీ

మానవపాడు: మండల కేంద్రంలో ఓపెన్ టూ ఆల్ వాలీబాల్ టోర్నీని మండల కేంద్రంలో నిర్వహించే ఈదమ్మ దేవర సందర్భంగా ఈ నెల 29న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వీరన్న, రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిని రూ.లక్ష బోయ రామన్న కుమారులు, రెండో బహుమతి రూ.60 వేలు బోయ రామన్న కుమారుడు బోయ బీసన్న, మూడో బహుమతిని రూ.40వేలు మురళీధర్‌రెడ్డి, నాలుగో బహుమతి రూ.25 వేలు ఎర్రన్న కుమారులు అందిస్తున్నారని నిర్వాహకులు తెలియజేశారు. అన్నదానాన్ని వాల్మీకి, వారి కుమారులు అందిస్తారన్నారు. పూర్తి వివరాలకు 8712525623, 9640810989 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

సమావేశానికి తరలిన బీఆర్‌ఎస్ నాయకులు

రాజోళి: అలంపూర్ చౌరస్తాలో మంగళవారం జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి మండలంలోని నాయకులు తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరైన ఈ సమావేశానికి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. అంతకు ముందు విలేఖరులతో మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గం నుంచి బారీ మెజార్టీని బీఆర్‌ఎస్ సాధిస్తుందని అన్నారు.

ఎండలు ఎక్కువ.. జాగ్రత్తలు తీసుకోండి

మానవపాడు: ఎండలు ఎక్కువగా ఉన్నాయని జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య సూపర్‌వైజర్ చంద్రన్న తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ఎండ తీవ్రతపై ప్రజలు తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు ఎండల దృష్ట్యా జాగ్రత్తలు తీసుకొని ఎక్కువగా ఎండలకు ప్రయాణాలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆశలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం

శాంతినగర్: వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకలలో వెలిసిన శ్రీ నీలకంఠేశ్వరస్వామి రథోత్సవ వేడుకలు మంగళవారం రాత్రి వైభవంగా కొనసాగాయి. నీలకంఠేశ్వరస్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా భ్రమరాంభసమేతంగా గ్రామంలో వెలిసిన నీలకంఠేశ్వరస్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన పూజలు చేశారు. రాత్రి స్వామి వారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను రథోత్సవంపై ఉంచి గ్రామంలో ఊరేగించారు. రథోత్సవం సందర్భంగా భక్తులు ఆలపించిన భజనలు, మేళతాళాలతో శివనామస్మరణలు మార్మోగాయి.

చలివేంద్రం ఏర్పాటు



రాజోళి: మండలంలోని మాన్‌దొడ్డిలో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. స్థానిక గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా మాన్‌దొడ్డితో పాటు ఆయా గ్రామాల వారికి దాహం తీర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. మండుతున్న ఎండల దృష్ట్యా వాహనదారులకు, బాటసారులకు ఈ చలివేంద్రం దాహం తీర్చుతుందని ఏర్పాటు చేసినట్లు గ్రామపెద్దలు తెలిపారు. స్థానిక బస్టాండ్ సమీపంలోని సినిమా థియేటర్ వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

మేడికొండ అభ్యర్థి నామినేషన్



అయిజ: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా వీసీకే(విముక్త చిరుతల కక్షి) పార్టీ నుంచి మేడికొండకి చెందిన దాసరి రాముడు కుమార్తె దాసరి భారతి మంగళవారం రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ అందజేశారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్లా

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండల పరిధిలోని సాతర్లకి చెందిన షేక్ అబ్దుల్లా బీజేపీ ఇటిక్యాల మండల అధ్యక్షుడిగా మంగళవారం ఎన్నికయ్యారు. షాబాద్‌లో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికై నియామక పత్రం అందుకున్నట్లు తెలియజేశారు.

పొంచి ఉన్న ముప్పు

- ప్రమాదభరితంగా రోడ్డు ప్రక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



అమరవాయి వద్ద రోడ్డు పక్కన ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

మల్దకల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. రైతు వ్యవసాయ పొలాల పక్కన, రోడ్లకు సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమరవాయి, మల్దకల్, బిజ్వారం, తాటికుంట, నాగర్‌దొడ్డి, నీలిపల్లి గ్రామాల సమీపంలో ఇళ్లకు దగ్గరగా, అదే విధంగా అమరవాయి, బిజ్వారం, మల్దకల్ గ్రామ ప్రధాన రహదారుల పక్కన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. దీంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని రైతులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ రోడ్లపై వాహనాలు ఢీకొని ప్రమాదం జరిగిన సంఘటనలు ఉన్నాయి. అయిజ– గద్వాల ప్రధాన రహదారిలోని అమరవాయి– చింతలముని స్వామి ఆలయ సమీపంలో రోడ్డుకు సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో వ్యవసాయ పొలాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే బస్సులు, ద్విచక్ర వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్త వహించినా.. విద్యుత్ స్తంభాలను ఢీకొని ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. గతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో రైతు గోవిందు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. అలాగే గ్రామానికి చెందిన మరో రైతు పశువులు విద్యుత్ ప్రమాదానికి గురై మృతిచెందాయి. అమరవాయి నుంచి బిజ్వారం గ్రామానికి వెళ్లే రహదారిలో ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డు పక్కన ఉండటంతో రోడ్డుపై వెళ్లే వాహనాలకు తీగలు తగిలి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయిని, వాహనదారులు వాపోతున్నారు. కిందకు వేలాడే విద్యుత్ తీగలతో పాటు రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మరో చోటుకు మార్చాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. పట్టించుకోవడం లేదని రైతులు, వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ జిల్లా అధికారులు స్పందించి ప్రమాదభరితమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించడంతో పాటు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని రైతులు, వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్లు..



రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నాయి. రాత్రి సమయంలో వాహనదారులకు ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు వాటిని మార్చాలి.

– విష్ణువర్ధన్‌రెడ్డి, అమరవాయి

ప్రమాదాలు జరగకుండా చూడాలి..



రోడ్డు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో అతివేగంగా వచ్చిన వాహనాలు, చుట్టు పక్కన పొలాల రైతులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయడంతో పాటు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలి.

– బుడ్డన్న, మల్దకల్

సమస్య పరిష్కరించేందుకు చర్యలు..

మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెను ఏర్పాటు చేయడంతో పాటు వేలాడుతున్న తీగలను సిబ్బందితో సరిచేయించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. ఎలాంటి సమస్యలు తలెత్తినా దృష్టికి తీసుకురావాలి.

– దుర్గాప్రసాద్, ఏఈ, మల్దకల్

ఘనంగా హనుమాన్ జయంతి



ధరూరులో హనుమాన్ శోభాయాత్ర

ధరూరు: మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగానే స్థానిక శ్రీఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి పుర వీధుల వెంట హనుమాన్ శోభాయాత్ర కొనసాగింది. ఆంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగించారు. వైఎస్సార్ చౌరస్తాలో డీజే పాటలకు నృత్యం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ్ల రాజశేఖర్‌రెడ్డి, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్, డీఆర్ విజయ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ధరూరులో పల్లకీసేవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఆంజనేయస్వామి ఇరుముడి..

గట్టు: గట్టులోని గండి ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆంజనేయస్వామి మాలదారులు ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మాలదారులు దీక్ష విరమణలో భాగంగా ఇరుముడి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఆంజనేయస్వామి మాలధరించిన భక్తులు ఇరుముడితో దీక్ష విరమించారు.



గట్టులో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాలదారులు

అభయాంజనేయస్వామి ఆలయంలో..



హనుమాన్ చాలీసా పారాయణం చేస్తున్న అర్చకులు

ఎర్రవల్లిచౌరస్తా: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ భక్తుడు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు ఆంజనేయస్వామికి ఆకుపూజ, అభిషేకంతో పాటు వివిధ ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో బీచుపల్లి పుణ్యక్షేత్రానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో అభయాంజనేయస్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

అగ్నికి ఆహుతైన ఈతచెట్లు

శాంతినగర్: కొందరు నిర్లక్ష్యంగా చెత్తను అంటించడంతో సుమారు వంద వరకు ఈత చెట్లు కాలి బూడిదైన సంఘటన వడ్డేపల్లి మండల పరిధిలోని జూలెకల్ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు జక్కిరెడ్డిపల్లి గోవర్ధనగౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉపాధి పనుల్లో భాగంగా చేపట్టిన పనుల్లో పిచ్చిమొక్కలు తొలగించిన కూలీలు చెత్తకు నిప్పంటించారు. ఆ చెత్త కాలుతూ.. వచ్చి వాగు సమీపంలో పెంచిన వంద వరకు ఈత చెట్లు అగ్నికి ఆహుతి అయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈత చెట్లు కాలిపోవడంతో తమ కుల వృత్తి, కల్లు గీత పనికి తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు.

ఆర్థిక సాయం అందజేత

అయిజ: తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న పులికల్‌కి చెందిన దేవన్న ఏడాది కిందట మృతిచెందాడు. ఆయన కుమార్తె శుభశ్రీకి మంగళవారం పులికల్‌లో రిసెప్షన్ కొనసాగగా.. వేడుకకు హాజరైన వివిధ ప్రజా సంఘాల నాయకులు పెళ్లి కుమార్తె తల్లి శకుంతలకు రూ.2,50,000 నగదును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, పౌరహక్కుల సంఘం, అంబేడ్కర్ సంఘం, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సువార్త స్వస్తత మహాసభలు ప్రారంభం



ధరూరు: సమస్యల్లో కుంగి ఉన్నా.. కలవరాల మధ్యలో ఉన్నా.. ఆశ్చర్య కార్యములు చేసే దేవుడు మన ఏసుక్రీస్తు ప్రభుల వారు అని గుంటూరు హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ జాన్‌వెస్లీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గాండ్ల వీరప్ప స్టేడియంలో హోసన్నావ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సువార్త స్వస్తత మహా సభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు జరిగిన కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా ఆయన హాజరై ఆయా ప్రాంతాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన క్రైస్తవులనుద్దేశించి మాట్లాడారు. దేవుడికి ఇష్టమైన కార్యములు చేయాలని, ముఖ్యంగా లోకానుసారమైన వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి ప్రభాకర్, సెంటర్ పాస్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశంలో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

ధరూరు: పరీక్షల ఫలితాల నేపథ్యంలో ఫెయిల్ అయినా మరో సారి రాసుకుని గట్టెక్కవచ్చని, క్షణికావేశంలో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఉప్పేరు పీహెచ్‌సీ డాక్టర్ ఏంజిల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉప్పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ బీఎం సంతోష్, డీఎంహెచ్‌ఓ శశికళ ఆదేశానుసారం వారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఇంటర్, పదో తరగతి విద్యార్థుల ఫలితాల నేపథ్యంలో ఆత్మహత్యలపై ఆమె పలు సూచనలు సలహాలు చేశారు. సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 14416కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి రవిచందర్, సూపర్‌వైజర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రామాపురంలో ప్రత్యేక పూజలు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న గ్రామస్తులు

శాంతిగనర్: మండలంలోని రామాపురంలో ఉభయ లింగేశ్వర స్వామి నూతన ఆలయంలో బుధవారం నిర్వహించనున్న నూతన విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. నూతన దేవతా మూర్తులకు జలాదివాసం, దాన్యాధివాసం, గంగ పూజ, 11 మంది జంటలతో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో..

ఉండవెల్లి: మండలంలోని కంచుపాడు రేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయం ఆవరణలో జనసంద్రంతో మునిగిపోయారు. టెంకాయలు, కూల్‌డ్రింక్స్ ధరలు అధికంగా పెంచేశారు. పార్కింగ్‌కు స్థలం లేక ఎక్కడంటే అక్కడ నిలిపివేశారు.

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు జిల్లా ఉపాధ్యాయుడు

గద్వాల: రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రవిశంకర్ ఎంపికయ్యారు. రవిశంకర్ పుల్లూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం–2024ను పురస్కరించుకుని రాష్ట్ర విద్య పరిశోధన మండలి 'సైన్స్ ఎడ్యుకేషన్–రైజింగ్ భారత్' అనే అంశంపై సెమినార్ నిర్వహించింది. దీనికి ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, పరిశోధకుల నుంచి సెమినార్ పత్రాలను ఆహ్వానించింది. 'వర్చువల్ రియాల్టీ సాంకేతిక పరిజ్ఞానంతో విజ్ఞాన శాస్త్ర బోధన' అనే శీర్షికతో ఉపాధ్యాయుడు రవిశంకర్ పంపిన సెమినార్ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ నెల 25, 26 తేదీల్లో రాష్ట్ర విద్యా పరిశోధక మండలి ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా సెమినార్ పత్రాలను ప్రదర్శించాల్సి ఉంది. రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికైన రవిశంకర్‌కు పలువురు ఉపాధ్యాయులు, పుల్లూరు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



రవిశంకర్

ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

గద్వాల అర్బన్: క్రీడాకారులు క్రీడల్లో మెరుగైన నైపుణ్యాన్ని ప్రదర్శించి రాణించాలని జెడ్పీ చైర్‌పర్సన్ సరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 8వ వార్డు కౌన్సిలర్ జయమ్మ కోటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన డీటీపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడాస్ఫూర్తితో రాణించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాసులు, మహేష్, రామకృష్ణ, నర్సింహులు, గోపాల్, రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కళలను ప్రోత్సహించాలి



డ్యాన్స్ స్టూడియోను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ విజయ భాస్కర్

అయిజ: భారత దేశం కళలకు పుట్టినిల్లు, కళలను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని ఎస్‌ఐ విజయభాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నటరాజ్ డ్యాన్స్ స్టూడియోను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్‌ఐ హాజరై మాట్లాడారు. భారత దేశంలో అనేక కళలు అంతరించిపోతున్నాయని, వాటిని అంతరించకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దాని కోసం కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ప్రతిఒక్క విద్యార్థిలో ఏదో కళ దాగి ఉంటుందని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి చిన్నారుల్లో దాగిఉన్న కళలను వెలికి తీసి ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో మాస్టర్ వీరేష్, ప్రకాష్, లక్షణ్, చిన్న, లత, అక్షిత, ప్రవళిక, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా తనిఖీలు



నందిన్నె చెక్‌పోస్ట్ తనిఖీ చేసిన సిబ్బంది

కేటీదొడ్డి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర నందిన్నె చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని ఎక్సైజ్ సీఐ వరద శ్రీనివాసులు అన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుంచి తెలంగాణ వైపు వచ్చే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు. అలాగే మద్యం, సార, గంజాయి, రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వాహనాల రాకపోకలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ చక్రవర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలంలో కంచె ఏర్పాటు



కంచె ఏర్పాటు చేస్తున్న అధికారులు

రాజోళి: మండలంలోని పచ్చర్లలో కొన్ని నెలలుగా నడుస్తున్న లక్ష్మమ్మ అవ్వ ఆలయ స్థల వివాదం తెలిసిందే. కాగా ఈ స్థలంలో మంగళవారం అధికారులు కంచె ఏర్పాటు చేశారు. ఈ స్థలం అన్యాక్రాంతం అవుతుందని లోకాయుక్తకు అందిన ఫిర్యాదుల మేరకు, లోకాయుక్త నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఎనిమిది సెంట్ల స్థలంలో కంచె ఏర్పాటు చేశారు. లోకాయుక్త ఆదేశాల మేరకు వివాదా స్థలాన్ని గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకున్నట్లు ఎంపీఓ తెలియజేశారు.

ప్రజల ప్రాణరక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యం



అవగాహన కల్పిస్తున్న సీఐ భీమ్‌కుమార్

మల్దకల్: ప్రజల ప్రాణరక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యం అని గద్వాల సీఐ భీమ్‌కుమార్ పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం మల్దకల్ పోలీస్‌స్టేషన్‌ను సీఐ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను సీఐ పరిశీలించారు. అలాగే పోలీస్‌స్టేషన్‌కు వచ్చే కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం అమరవాయిలో ప్రజలకు సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే పోలీసులు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి

ధరూరు: చిన్నారులు బాగా చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని జీహెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి అన్నారు. పాఠశాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ కాన్సెప్ట్ స్కూల్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎం, కాంప్లెక్స్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. వేసవి సెలవుల్లో ఇంటి వద్దే ఉండాలని, బావులు, చెరువులు, కుంటల వద్దకు ఈతకు వెళ్లి ఇబ్బందులకు గురికావొద్దని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గన్నారు.

పూర్తి కూలీ అందేలా చూడాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ నర్సింగ్ రావ్

ఉండవెల్లి: మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను డీఆర్‌డీఓ నర్సింగ్ రావ్ పరిశీలించారు. మంగళవారం ఉపాధి కూలీలు 100 రోజుల పనులను పూర్తి స్థాయిలో మస్టర్‌లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో పొందపరిచి అమౌంట్‌ను జమ చేయాలని డీఆర్‌డీఓ అధికారులకు సూచించారు. ఉపాధి కూలీలకు ప్రతి పనిలో మస్టర్ తప్పనిసరిగా ఉండి గ్రూపులో పొందుపరచాలని తెలిపారు. గ్రామంలో 100 రోజుల పనులకు రోజువారి కూలీ రూ.300 ఉంటుందని తెలిపారు. సరైన కొలతలతో కూలీ అందజేయాలని సూచించారు. ఎండలు అధికంగా ఉండడంతో వారికి నీడను ఏర్పాటు చేసి, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. ఎంపీడీఓ జబ్బార్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, ఏపీఓ సుజాత, ఏపీఎం కోటేశ్వరి, టీఏ రామచంద్రుడు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



జక్కిరెడ్డిపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ కార్యకర్తలు



ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీజేపీ నాయకులు

శాంతిగనర్: బీజేపీ అధికారంలోకి వస్తే పేదలకు మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని బీజేపీ వడ్డేపల్లి మండల అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. మంగళవారం మండలంలోని జక్కిరెడ్డిపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అయ్యారాజు, రఘుస్వామి, ఆంజనేయులు, బీకే శ్రీను పాల్గొన్నారు.

కేటీదొడ్డి: పీఎం నరేంద్రమోదీ పాలనలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి సుభిక్షంగా ఉందని, మరోసారి బీజేపీకి పట్టం కట్టాలని బీజేపీ బూత్ కృష్ణకాంత్ అన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్దతుగా మంగళవారం మండల పరిధిలోని పాగుంటలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుడు శివ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామంలోని ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలతో పాటు ఎంపీ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. నాయకులు నరేష్, సుదాకర్, రమేష్ తదితరులు ఉన్నారు.